# మన ఓటు.. మన భవిష్యత్తు

## లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీ

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: ఓటు....ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలకు ఉన్న అ త్యంత శక్తివంతమైన ఆయుధం. ఒక్క క్షణం ఆలోచించి వేసే ఈ ఓటు దేశ భవిష్యత్తును, దేశ ప్రజల మనుగడను నిర్ణయిస్తుందనడం లో ఆశ్చర్యం లేదు. అంతటి గొప్ప ఆయుధా న్ని ఎలా వాడాలో దేశ ప్రజల్లోని చాలామంది విద్యావంతులతో సహా గ్రామీణ ప్రాంత జనాభాకు తెలియడం లేదు. సాధారణ ఎన్నికల్లో ప్రతిసారి 60 శాతానికి మించి పోలింగ్ జరగడం లేదు. దీనికి కారణం ఓటు హక్కుపై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణం. ప్రజలకు దీనిపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతోంది. ప్రభుత్వానికి తోడుగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు కూడా సహాయం చేస్తున్నాయి.

ఇందులో భాగంగానే లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కేబీఆర్ పార్కు వద్ద శనివారం ఓటుపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ 'దేశ భవిష్యత్తును, మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి. ఎప్పుడో ఒక సారి మీ చేతిలోకి వచ్చే ఓటు ఆయుధాన్ని వినియోగించుకుని సరైన నాయకుణ్ణి ఎన్నుకోండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ గౌతమ్ సావంత్, ఒక్రిడ్జ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యావంతుల కృషి ఎంతో అవసరం

దేశ ప్రజల్లో ఒక అంశంపై అవగాహన కల్పించాలంటే ముఖ్యంగా అది విద్యావంతులతోనే సాధ్యం అవుతుంది. ఓటు విలువ, దేశ పరిస్థితుల గురించి వారికి తెలియంది కాదు. ప్రతి విద్యావంతుడు తన చుట్టు పక్కల వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి ప్ర యత్నిస్తే చాలు దేశ ముఖ చిత్రమే మారిపోతుంది.



ర్యాలీని ప్రారంభిస్తున్న సైబరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్

### దేశం బాగుండాలంటే



మన దేశం బాగుండేలా చేసే ఒకే ఒక ఆయుధం ఓటు. దేశ ప్రజలు తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకుంటే దేశ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుంది. వచ్చే ఎన్నికల వరకు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

● జేపీ చౌదరి, లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు

### నాకే కనుక ఓటు హక్కు ఉంటే



నాకే కనుక ఓటు హక్కు ఉంటే దేశానికి ఉపయోగపడే నాయకుణ్ణి ఎన్నుకునేదాన్ని. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను. మా అమ్మా నాన్న, బంధువులందరూ ఓటు వేసేలా ప్రయత్నం చేస్తాను. ఇలాంటి ఓటు హక్కు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని మా ఫ్రెండ్స్ అంత కలిసి నిర్ణయం తీసుకున్నాం.

● అమిరా, విద్యార్థి








## స్ఫూర్తినిచ్చిన 3కే వాక్

నగరంలో లెట్స్ ఓట్ అండ్ ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించిన ఓట్ ఫర్ మై ఫ్యూచర్ వాక్ స్ఫూర్తిదాయకంగా జరిగింది. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ఈ వాక్‌ను సైబరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ప్రారంభించారు. అడిషనల్ డీజీపీ గౌతమ్ సవాంగ్ లెట్స్ ఓట్ నేషనల్ కోఆర్డినేటర్ జే.పి.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

- కెఎన్‌ఎన్, హైదరాబాద్




केबीआर पार्क से जुबली चेक पोस्ट तक ओकरिज इंटरनेशनल स्कूल द्वारा वोट फॉर माई फ्यूचर वॉक को झंडी दिखाते साइबराबाद पुलिस आयुक्त सी.वी. आनंद। साथ में अतिरिक्त डीजीपी गौतम सवांग, लेट्स वोट के राष्ट्रीय समन्वयक जे.ए. चौधरी व अन्य।






# ఓటు ఉండటమే కాదు.. వేయాలి

## ఉత్సాహంగా అవగాహన నడక

**జూబ్లీహిల్స్:** ఓటు ఉండటమే కాదు.. ఓటు వేయడం కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అదనపు డీజీపీ గౌతం సవాంగ్, సైబరాబాద్ సీపీ సి.వి. ఆనంద్ అన్నారు. లెట్స్ ఓట్ సంస్థ, ఓక్రిడ్జ్ పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం ఉదయం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, తిరిగి కేబీఆర్ పార్క్ వరకు 'భవిష్యత్తు బాటకు ఓటు' పేరుతో ఓటు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక నడకను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులతో పాటు లెట్స్ ఓట్ సంస్థ నుంచి జె.ఎ. చౌదరితో పాటు విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఓటు ఆవశ్యకతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అతిథులు మాట్లాడుతూ మన స్నేహితులతో పాటు చుట్టుపక్కల వారికి ఓటు ఆవశ్యకత గురించి విద్యార్థులు తెలియజెప్పాలని అతిథులు సూచించారు.




**అందరూ ఓటెయ్యాలి...**
**అవినీతిపై వేటెయ్యాలి...**

ఓటు నమోదే కాదు... వేయటాన్నీ బాధ్యతగా గుర్తించాలంటూ శనివారం బంజారాహిల్స్‌లో ప్రత్యేక వాక్‌ను నిర్వహించారు. విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.






# ఓటు..మన హక్కు

**ఉత్సాహంగా 'ఓట్ ఫర్ మై ఫ్యూచర్'పై అవగాహన వాక్**

బంజారాహిల్స్, టీ మీడియా : ఓటు ప్రాధాన్యతను తెలియజే-సేందుకు లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థ-ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్తాధ్వర్యంలో శనివారం ఉదయం 'ఓట్ ఫర్ మై ఫ్యూచర్' పేరుతో వాక్ నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్






పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటుకు ఎంతో శక్తి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో చదువుకున్న యువత, ఉద్యో-గులు ఓటింగ్‌కు దూరంగా ఉండటం వల్ల సరైన వ్యక్తులు చట్టసభలకు వెళ్లే అవకాశం కలగడం లేదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకో-వాలని కోరారు. ఈ వాక్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారి గౌతమ్ సావంగ్, లెట్స్ ఓట్ జాతీయ కో- ఆర్డినేటర్ జేపీ చౌదరి, సామాజికవేత్తలు, ఓక్రిడ్జ్ స్కూలుతో-పాటు 500 మంది విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.




---




## ● ఓటే ఆయుధం

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేనని.. ఓటు ఉన్న ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ పిలుపునిచ్చారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్-లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తాధ్వర్యంలో శనివారం ఉదయం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు వద్ద 'ఓట్‌ఫర్ మై ఫ్యూచర్' పేరుతో నిర్వహించిన వాక్‌ను ఆయన జెండాఊపి ప్రారంభించారు. సీనియర్ ఐపీఎస్ గౌతమ్‌సావంగ్, లెట్స్‌ఓట్ జాతీయ కోఆర్డినేటర్ చౌదరి, విద్యార్థులు ఈ వాక్‌లో పాల్గొన్నారు.

- బంజారాహిల్స్, న్యూస్‌లైన్







# ఓటు హక్కు వినియోగించుకోండి

## విద్యార్థుల అవగాహన ర్యాలీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలంటూ విద్యార్థులు సూచిస్తున్నారు. శనివారం కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు ప్లకార్డులతో విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.






# ఓటు హక్కును వినియోగించుకోవాలి




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఓటు హక్కు..మన జన్మహక్కని ప్రతీ పౌరుడు విధిగా ఓటును సద్వినియోగం చేసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఓక్రిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో కేబీఆర్ పార్కు వద్ద నిర్వహించిన 'నడక'ను సీవీ ఆనంద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా స్వామ్యమైన మన దేశంలో వాక్ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం గొప్ప వరమని చెప్పారు. రాజకీయాలను నిర్దేశించే ఓటు హక్కును తప్పనిసరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ పాఠశాలల విద్యార్థులు, పలు పౌరులతో పాటు సీనియర్ ఐపీఎస్ గౌతం సవాంగ్ తదితరులు పాల్గొన్నారు.



नागरिकों को मतदान करने के प्रति जागरूक करने के उद्देश्य से रैली निकालते हुये स्कूली विद्यार्थी ।

# LET'S VOTE




*Oakridge International School organised a rally called 'Vote for my Future Walk' from KBR park to Jubilee Check post on Saturday. The walk was flagged- off by CV Anand, Commissioner, Cyberabad and Gautham Sawang, Addl DGP along with 'Let's vote' national coordinator J A Chowdhary. About 500 school children and volunteers participated in the walk. The objective of this walk was to bring awareness in the youth on 'importance of vote in democracy' and enable them to participate in large numbers in the forth coming general elections.*